ENADU

14 APR 2021

## 15 నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం

**యానాం:** భారత ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, సముద్ర చేపలవేట నియంత్రణ చట్టాన్ని అనుసరించి ఈ నెల 15 నుంచి జూన్ 14 వరకు యానాం ప్రాంత మత్స్యకారులకు సముద్రంలో చేపల వేటను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు మత్స్యశాఖ సహాయ సంచాలకుడు దడాల గొంతెయ్య తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల్ని ఉల్లంఘిస్తే బోటు రిపేరు సహాయం, వేట నిషేధ సహాయం నిలిపివేస్తామని స్పష్టం చేశారు.

యానాంలో మంగళవారం 329 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 32 మంది పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు ఆరోగ్యశాఖాధికారులు తెలిపారు.

## నీటి పొదుపు పాటించాలి

**యానాం:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం గోదావరి నీటి సరఫరా ఆలస్యమయ్యే పరిస్థితి ఉన్నందున ఈ వేసవిలో ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వినియోగించాలని పరిపాలనాధికారి అమన్‌శర్మ కోరారు. మంగళవారం నుంచి సాయంత్రం పూట కొళాయిల ద్వారా నీటి సరఫరా 15 నిమిషాలు తగ్గిస్తున్నట్లు చెప్పారు.

ANDHRA JYOTHI

14 APR 2021

## తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

యానాం, ఏప్రిల్ 13: యానాం నియోజకవర్గంలో తాగునీటిని ప్రజలు పొదుపుగా వాడుకోవాలని యానాం పరిపాలనాధికారి అమన్‌శర్మ కోరారు. ధవళేశ్వరం నుంచి యానాం వచ్చే తాగునీరు ఈఏడాది 90రోజులు నిలుపుదల చేయనున్నట్టు ధవళేశ్వరం అధికారులు తెలిపారన్నారు. మంగళవారం నుంచి నీటి సరఫరా 15నిమిషాలు వ్యవధి తగ్గించడం జరుగుతుందన్నారు.

## రాజీవ్‌గాంధీబీచ్‌లో వాటర్ కూలర్ ప్రారంభం

యానాం, ఏప్రిల్ 13: పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజీవ్‌గాంధీ బీచ్‌లో ఉన్న టూరిస్ట్ పోలీస్‌బూత్‌కు సజ్జా శకుంతల, జంపన శ్రీనివాసరాజులు వాటర్ కూలర్‌ను బహూకరించారు. ఈకూలర్‌ను ఎస్పీ రాజశంకర్ వెల్లాట్ ప్రారంభించారు. కోస్టల్ ఇన్‌స్పెక్టర్ గూటం శివగణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ అర్వీసేల్వం, గూటం శివగణేష్, రాము పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. దాతలను ఎస్పీ సత్కరించారు.

## వేట నిషేధం అమలు

యానాం, ఏప్రిల్ 13: సముద్రంలో చేపల వేటకు సంబంధించి గురువారం నుంచి నిషేధం విధించినట్టు యానాం మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. జూన్14 వరకు 61రోజులు ఈనిషేధం అమలులో ఉంటుందన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

SAKSHI

14 APR 2021

### వ్యాక్సినేషన్‌కు ముందుకు రావాలి

యానాం: కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వ్యాక్సిన్ వేసుకునేందుకు ముందుకు రావాలని రీజినల్ అడ్మినిస్ట్రేటర్ అమన్‌శర్మ కోరారు. మంగళవారం ఆయన ఆర్‌ఏఓ చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. మాస్క్ లేకపోతే జరిమానా విధిస్తారని హెచ్చరించారు.

### తాగునీరు వృథా చేయకండి

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అవుతున్నందున కాలువల ద్వారా నీటి సరఫరా తగ్గుతుందని ఈ నేపథ్యంలో అందరూ తాగునీటిని వృథా చేయవద్దని కుళాయిల ద్వారా సరఫరా చేసే నీరు కాలపరిమితిని 15 నిమిషాలు తగ్గిస్తున్నట్టు తెలిపారు.

## చిత్రసాహిత్యం పుస్తకావిష్కరణ

**యానాం:** యానాంలోని శ్రీ భూసమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆగమ పండితులు, పద్యకవి పెద్దింటి లక్ష్మణాచార్యులు రచించిన చిత్రసాహిత్యం పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఆలయంలో స్వామివారి సన్నిధిలో జరిగిన కార్యక్రమానికి పలువురు కవులు హాజరయ్యారు.

## 15 నుంచి వేట నిషేధం

**యానాం:** భారత ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సముద్ర ఫిషింగ్ నియంత్రణ చట్టం అనుసరించి ఈనెల 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల పాటు సముద్రంలో చేపల వేట నిషేధించినట్టు మత్స్యశాఖ సహాయ సంచాలకులు దడాల గొంతియ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. మత్స్యకారులందరూ వేట

14 APR 2021 ANDHRA PRABHA
ANDHRA PRABHA

## రాజీవ్ బీచ్‌లో వాటర్‌కూలర్ ప్రారంభం

**యానాం, ప్రభన్యూస్ :** యానాం నియోజవర్గంలోని పోలీస్ శాఖ ఆద్వరంలో రాజీవ్ గాంధి బీచ్ లో ఉన్నా టూరిస్ట్ టూరిస్ట్ పోలీస్ బూత్‌లో దాతల సజ్జా శకుంతల , జంపన శ్రీనివాసరాజులు సమకుర్చిన వాటర్ కూలర్‌ను యానాం ఎస్పీ రాజశంకర్ వెల్లాట్ ప్రారంభించారు. కోస్టల్ ఇన్‌స్పెక్టర్ గూటం శివగణేష్ అద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండు వేసవిలో యానాం రాజీవ్ గాంధీ బీచ్ కు వచ్చే పర్యాటకులకు సేదా తీరేందుకు టూరిస్ట్ పోలింగ్ బూత్ వద్ద సౌకర్యాలను ఏర్పాటు చేశారు . దీనిలో భాగంగా వాటర్ కూలర్‌ను అందుబాటులో తీసుకోచ్చారు . ఈ సందర్భంగా దాత లను ఎస్పీ సత్కరించారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్ పేక్టర్ ఆర్వి సేల్వం , గూటం శివగణేష్ , రాముతో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు .

## యానాంలో కరోనా విలయతాండవం

**యానాం, ప్రభన్యూస్ :** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో కరోనా మహమ్మారి రోజురోజుకీ విలయతాండవం చేస్తుంది మంగళవారం ఒక్క రోజే 32 పాజిటివ్ కేసు లు నమోదు అయ్యాయి దీనితో వందలు దాటిన కరోనా రెండో దశ కేసులు భయాందోళనలో ప్రజలు ఈ సందర్భంగా పరిపాలనా అదికారి అమన్ శర్మ మాట్లాడుతూ కరోనా మహమ్మారి రెండో దశ ప్రభావం మరింత ఎక్కువగా ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు తప్పనిసరిగా మాస్క్, శానిటేజర్ , ఉపయోగిస్తూ సామాజిక దూరం పాటించాలన్నారు చర్చిలు, మసీదులు ,ఫంక్షన్ హాల్స్, హెూటల్స్ తదితర ప్రాంతంలో తప్పనిసరిగా సామాజిక దూరం పాటిస్తూ కోవిడ్ నిబంధలను తప్పనిసరిగా ఆసరించాలని కోరారు మాస్క్ ధరించినవారికి పోలీస్, మున్సిపాలిటీ, రెవెన్యూ శాఖలు పెనాల్టీలు విదిస్తాయి అని ప్రజలందరూ గమనించాలని కోరారు

## తాగునీటిని పోదుపుగా వాడుకోవాలి

### 90రోజులపాటు కాలువలు మూసివేత: ఆర్ఎ అమన్‌శర్మ

**యానాం, ప్రభన్యూస్ :** యానాం నియోజకవర్గంలో త్రాగునీటిని పోదుపుగా. వాడుకోవాలని యానాం పరిపాలనాధికారి అమన్ శర్మ కోరారు. ఈమేరకు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెలడించారు. ధవళేశ్వరం నుండి యానాంకు వచ్చే త్రాగునీరు ఈ సంవత్సరం 90రోజులపాటు నిలుపుదలచేయడం జరుగుతుందని ధవళేశ్వరం అధికారులు తెలిపారన్నారు. ప్రతిఏటా 60రోజులు మాత్రమే నిలిపివేసే వారు అయితే పోలవరం ప్రాజెక్టు పనుల దృష్ట్యా ఈ సంవత్సరం మూడు నెలల పాటు 90 రోజులు ) కాలువ నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. యానాం ప్రజలు మంచినీటికోసం పూర్తిగా ధవళేశ్వరం బ్యారేజ్ నుండి వచ్చే నీటి మీద ఆధారపడి ఉండటం వల ఈ సంవత్సరం మంచినీటి ఎద్దడి ఏర్పాడే అవకాశం ఉందన్నారు . ఈ నేపథ్యంలో మంచినీటి నిల్వలను పొదుపుగా వాడుకునేందుకు మంగళవారం సాయంత్ర నుండి ఇచ్చే నీటి సరఫరాలో 15 నిమి షాల వ్యవదిని తగ్గించడం జరుగుతుందన్నారు . ప్రజలందరూ గమనించి మంచినీటిని వృధాచేయక పొదుపుగా వాడుకుని ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు .